నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 347 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 6 గురువారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ఐసిఏఆర్-సిఆర్ఐడిఏలో అర్ధశుష్క ఉష్ణ మండలాలలో స్థిరమైన భూవ్యవస్థాపన విధానాలపై ప్రాంతీయ శిక్షణ











హైదరాబాద్ / నగరనిజం : "అర్ధశుష్క ఉష్ణ మండలాలలో స్థిరమైన భూవ్యవస్థాపన విధానాలు వాతావరణ అనుకూలత కోసం" అనే అంశంపై ప్రాంతీయ శిక్షణను ఐసిఎఫ్ఆర్ఇ-అటవీ జీవ వైవిధ్య సంస్థ, హైదరాబాదు మరియు ఐసిఏఆర్-కేంద్ర స్థల నిర్జల వ్యవసాయ పరిశోధన సంస్థ, హైదరాబాదు సంయుక్తంగా మార్చి 5 నుండి 7, 2025 వరకు ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ లో నిర్వహిస్తున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఐసిఎఫ్ఆర్ఇ, దేరాదూన్ కు చెందిన "కేంద్ర స్థాయి ప్రాచుర్యం (సిఒఇ-ఎస్ఎల్ఎమ్)" ప్రాయోజించుచున్నది. భూసంస్కరణ మరియు అనుబంధ రంగాలలో పనిచేసే ప్రాంతీయ అధికారులు, పరిశోధకులకు శిక్షణ ఇవ్వడం దీని లక్ష్యంగా ఉంది. ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ లో శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిఒఇ-ఎస్ఎల్ఎమ్ సంచాలకులు శ్రీ వినయ్ కుమార్, ఐఎఫ్ఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐసిఎఫ్ఆర్ఇ-ఐఎఫ్బి, హైదరాబాదు సంచాలకులు ఈ. వెంకట్ రెడ్డి, ఐఎఫ్ఎస్, ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ సంచాలకులు (తాత్కాలిక బాధ్యత) డాక్టర్ ఎస్. కె. బాల్, అలాగే ఐసిఎఫ్ఆర్ ఇ-ఐఎఫ్బి, ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ నుండి విభాగాధిపతులు హాజరయ్యారు. ఈ శిక్షణలో అటవీ విభాగ, పరిధి అధికారులు, ఎస్ఎల్యూఎస్ఐ (హైదరాబాదు) ఫీల్డ్ అధికారులు, టిజిఐఆర్డీ అధికారులు,ఈటిసి అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, సహాయక ప్రొఫెసర్లు తదితరులు పాలోగన్నారు.

## కేసుల రాజీ కోసమే లోక్ అదాలత్

- కక్షి దారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- వికారాబాద్ పట్టణ సీఐ బి. భీమ్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి5,నగరనిజం : కేసుల రాజీకి లోక్ అదాలత్ మంచి సువర్ణ పరిష్కార వేదిక అని వికారాబాద్ పట్టణ సీఐ బి. భీమ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 8న వికారాబాద్ జిల్లా కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పలు రకాల కేసులను పరిష్కరించుకునేందుకు ప్రవేశపెట్టి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణలో కేసులు నమోదు చేసుకున్నవి ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజి చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం అన్నారు. ఎవరు ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ లో రాజి చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగప్రతిష్ట మహోత్సవమును విజయవంతం చేయాలి

- జే రత్నారెడ్డి మాజి కౌన్సిలర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 5 నగర నిజం :వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలోని తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పున: నిర్మాణ కర్త, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జే. రత్నారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.7వ తేదిన ఉదయం 8 గంటలకు గోపూజ, ధ్వజారోహణం, 9 గంటలకు మంటపప్రవేశం, అఖండ దీపారాధనతో పాటు మధ్యాహ్నం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం ఏడు గంటలకు గీతా వాహిని బృందం వికారాబాద్ వారిచే గీతా పారాయణం, లలితా సహస్రనామ పారాయణం ఉంటుంది. 8వ తేదీన 8:30 గంటలకు ఆవాహిక పూజ నవగ్రహ ఆవాహనం, హోమం, వాస్తు ప్రతిష్ట, హోమాలు, సామూహిక హోమాలు జరుగుతాయి. మధ్యాహ్నం రెండు గంటలకు హారతి, తీర్థ ప్రసాద వితరణ. చివరి రోజు 9వ తేదీ ఆదివారం ఉదయం ఆవాహిత పూజ, పిండి కాన్యాసం, విగ్రహాల మందిర ప్రదక్షణ ఉంటుంది. ఉదయం 10:53 నిమిషాలకు యంత్ర ప్రతిష్టా విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలిపూర్ణాహుతి నైవేద్యం హారతి తీర్థ ప్రసాద వితరణ జరుగును. ప్రతినిత్యం సాయంకాలం 6:30 గంటల నుండి ఏడు గంటల వరకు సాయంకాల పూజ హారతి మంత్రపుష్పం జరుగును. అంతేగాక ప్రతిరోజు భజన కార్యక్రమం, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పలు వురు ప్రముఖులు పాల్గొంటారు.కావున ఈ మహోత్తర కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

## ముదిరాజులకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి

### - బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్-

- ముదిరాజులకు నమ్మకద్రోహం చేసే వారిని బొంద పెడతామని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రతిన
- శంషాబాద్ తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ వేదికగా ప్రభుత్వానికి ముదిరాజుల కృతజ్ఞత సభ
- సీఎం రేవంత్ రెడ్డి తో పాటు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే చిత్రపటాలకు నేతల పాలాభిషేకం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్
- భారీగా తరలివచ్చిన ముదిరాజులు









రాజేంద్రనగర్, మార్చి 5(నగరనిజం ప్రతినిధి):ముదిరాజు బిడ్డకు డిప్యూటీ సీఎం పదవి కట్ట బెట్టాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముదిరాజు బిడ్డలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమితమైన గౌరవం ఉందని ఆయన ప్రకటించారు. మరోవైపు జనాభా ప్రాతిపదికన ముదిరాజులకు రాజకీయంగా పదవులు ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ పార్టీతో పాటు అన్ని రాజకీయ పక్షాలను డిమాండ్ చేశారు. ఇటీవల కుల గణన చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం... బీసీ జనాభాలో ముదిరాజుల జనాభా అధికంగా ఉన్నట్టు తేల్చింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలపడానికి బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ వేదికగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ముదిరాజుల కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి భారీగా తరలివచ్చిన ముదిరాజుల కృతజ్ఞత సభకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నేత నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు సిద్ధాంతి చౌరస్తా లోని ముదిరాజ్ భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్ తదితర ముదిరాజ్ సంఘ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే చిత్రపటాలకు నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్.... స్వాతంత్రం వచ్చాక గడిచిన 90 ఏళ్లలో బ్రిటిష్ పాలకుల తర్వాత బీసీ కుల గణన తో పాటు ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత ఒక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తిగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టిన దమ్మున్న నాయకుడని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కొనియాడారు. ముదిరాజులను ఏకం చేయడానికి త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పర్యటన చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు ముదిరాజు బిడ్డల జాతి ప్రయోజనాల కోసం త్వరలోనే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్ సారధ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తామని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు. ముదిరాజులను డి గ్రూపు నుండి ఏ గ్రూపులోకి మార్చే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామని చెప్పారు. ముదిరాజుల చిరకాల వాంఛను సీఎం రేవంత్ రెడ్డి తీరుస్తారని తమకు పూర్తి విశ్వాసం ఉందని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రకటించారు.

**• కోకాపేటలో ముదిరాజ్ భవన నిర్మాణం కోసం కృషి చేస్తా**


కేసీఆర్ ప్రభుత్వ ఆయాంలో రాజేంద్రనగర్ పరిధిలోని కోకాపేట వద్ద ముదిరాజ్ భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వెల్లడించారు. అయితే భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో పనులు మొదలు కాలేదని, ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చిస్తామని ఆయన ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కోకాపేట వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన ఐదెకరాల స్థలంలో ముదిరాజ్ భవన నిర్మాణం చేపట్టి తీరుతామని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, శంషాబాద్ మండల్ ముదిరాజ్ సంఘం నేతలు మెరుగు సురేష్ ముదిరాజ్, యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్, మేకల వెంకటేష్ ముదిరాజ్ (మాజీ కౌన్సిలర్), బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్ తదితర నేతలు పాల్గొన్నారు.

## రసూల్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, మార్చి 5 ( నగరనిజం ) : జాగృతి యూత్ కార్యకర్త రసూల్ కుటుంబానికి అండగా ఉంటామని జాగృతి యూత్ వ్యవస్థాపకులు, నల్లవెల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రవిగౌడ్ పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జాగృతి యూత్ కార్యకర్త రషీద్ వాళ్ళ నాన్న రసూల్ మృతి చెందారు. బుధవారం ఆ కుటుంబానికి జాగృతి యూత్ తరఫున, బీఆర్ఎస్ సీనియర్ నాయకుల సహకారంతో రూ.20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జాగృతి యూత్ వ్యవస్థాపకులు కాసాని రవి గౌడ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రసూల్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. రసూల్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు జాగృతి యూత్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, జాగృతి యూత్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ లేఖ



Phone : 23014481

Congress Parliamentary Party

Sonia Gandhi
Chairperson

February 26, 2025

Dear Smt Surekha,

Thank you for your letter of 13th February 2025, informing me about your recently conducted Maha Kumbha Abhishekam at the historic Kaleshwaram Temple, Telangana. I also thank you for the prasadam and appreciate your efforts in sharing the details.

With good wishes,

Yours sincerely,

Smt Konda Surekha
Minister for Environment, Forest & Endowments
Government of Telangana
#10,11,12, 4th Floor,
Dr BR Ambedkar Telangana State Secretariat
Hyderabad – 500 022

10, Janpath, New Delhi - 110 011

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 5 నగరనిజం :కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి మహా కుంబాభిషేకం ఘనంగా నిర్వహించినందుకు ప్రశంసించిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా.42 సంవత్సరాల తర్వాత ప్రత్యేక చొరవ తీసుకొని మహా కుంబాభిషేకం నిర్వహించడం హర్షణీయమన్న సోనియా గాంధీ.త్రివేణి సంగమం జలాలకి ఎంతో ప్రత్యేకత ఉందని ప్రస్తావించిన ఏఐసీసీ అగ్రనేత.తనకు ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను పంపించిందుకు కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన సోనియా గాంధీ.దాంతోపాటు, కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి స్థల విశిష్టతను, ప్రశస్థను తెలియజేసినందుకు కొండా సురేఖను అభినందించిన సోనియా గాంధీ.

నగరనిజం
అక్షరనిజం నగరనిజం

6 గురువారం,మార్చి,2025

# పురుగుమందుల పిచికారిపై రైతులకు అవగాహన సదస్సు




నారాయణపేట, మార్చి 5,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతులకు మరియు పురుగు మందుల డీలర్లు కు మిరప మరియు ఇతర రబీ పంట లో సమగ్ర సస్య రక్షణ పైన 2 రోజుల హృడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం హైదరాబాద్ ఇన్చార్జి శ్రీమతి సునీత గారి ఆధ్వర్యం లో జరిగింది. దీనికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ జాన్ సుధాకర్ గారు మరియు ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట రెడ్డి గారు పాల్గొన్నారు. రైతులు 100 మంది వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముందుగా శ్రీమతి సునీత, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతు కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, సర్వే ల గురించి వివరించి, మొక్కజొన్న పంట లో కత్తెర పురుగు నివారణ కు పాటించవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యలను చెప్పారు. వెంకట రెడ్డి మాట్లాడుతూ వరి లో సమగ్ర సస్య రక్షణ చర్యలను వివరించారు. ఉదయశంకర్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ అనే మొబైల్ యాప్ సస్య రక్షణలో ఏ విధంగా వాడాలో వివరించారు. వ్యవసాయం లో పంట మార్పిడి, ఎర పంటలు, మిత్ర పురుగుల గురించి, విత్తన శుద్ధి ఉపయోగాలు గురించి చెప్పారు. బసవన్నప్ప, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ పురుగుమందుల వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారు. క్షేత్ర ప్రదర్శన లో భాగంగా మొక్కజొన్న పొలం, వరి పొలం లో లింగకర్షక బట్టలు పెట్టి వాటి వాడకాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రహమాన్ గారు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి పరశురామ్ పాల్గొని రైతులకు మార్గదర్శకం చేసారు. రైతులు ఈ కార్యక్రమం లో ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించండి

- ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గ్యార పాండు
- జిల్లా పంచాయితీ అధికారికి వినతి పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, మార్చి 5 ( నగరనిజం ) : పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్యార పాండు, సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని, 2025 జనవరి నుండి నేరుగా కార్మికుల ఖాతాలో వేతనాలు జమ చేస్తామని ప్రకటించిన విధంగా తక్షణమే వేతనాలు చెల్లించాలని అన్నారు. ఎస్టీఓలలో నిలిచిపోయిన బకాయి వేతనాలు విడుదల చేయాలని, పంచాయతీల బ్యాంకు ఖాతాల ఫ్రీజింగ్ ను ఎత్తివేసి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్క పూట పని కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఎండల తీవ్రతను బట్టి ఖచ్చితంగా పనివేళల్లో మార్పులు చేయాలని వారు కోరారు. కార్మికులకు ఉన్న ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ వేతనాలు, బ్యాంకుల్లో ఫ్రిజింగ్ సమస్యలను నేటి నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిపి వేతనాల సమస్య రాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నారాయణపేట,మార్చి 5,(నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మద్దూర్ మండలం రెనివట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు విద్యార్థులు ఉపద్యాయులై తోటి విద్యార్థుల కు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ ఇష్టం తో చదివితే ఉన్నత శిఖరాలను అయిన అధిరోహించ వచ్చని, బాల్యదశ నుండి విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబర్చాలని మీలో ఉన్న సృజనాత్మకతను,నైపుణ్యాలను వెలికి తీయాలని కోరారు పాల్గొన్న అందరిని మెమెంటో తో సత్కరించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మెడల్స్ తో సత్కరించినట్టు తెలిపారు. నేడు పాఠశాల స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులలో జిల్లా కలెక్టర్ గా విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి గా జ్యోతి,మండల విద్యాశాఖాధికారి గా లావణ్య,పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు గా వెంకటమ్మ. వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులుగా విద్యార్థులు చక్కగా తమ ప్రతిభను ప్రదర్శించారు.

**• బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయ బృందం**

ఈ సందర్భంగా గతంలో ఉపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్లిన విజయశాంతి, రాములు,ఆనంతయ్య,యశ్వంత్, బాలకృష్ణ, పావని లను పాఠశాల ఉపాధ్యాయ బృందంచే సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయిక్ తో పాటు ఉపాధ్యాయులు వీరన్న,బాలరాజు, సతీష్,బ్రహ్మయ్య, సాయి కుమార్, రాజేష్,రాజశేఖర్, సలహుద్దీన్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాధవరం మాజీ ఎంపీటీసీని పరామర్శించిన బిజెపి పేట జిల్లా నాయకులు



నారాయణపేట,మార్చి 5,( నగర నిజం ):తీర్థయాత్రలకు వెళ్తూ కారు ప్రమాదానికి గురైన మాదారం మాజీ ఎంపిటిసి దుబ్బ ఆంజనేయులు గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నగారు. వారితోపాటు మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి , మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రం విడుదల



నిర్మల్ మార్చి 5 (నగరనిజం న్యూస్ ) మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఖానాపూర్ మండలంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు భాను బేగం అదిలాబాద్ జిల్లా నాయకురాలు రమ్య కళ ఆధ్వర్యంలో 115 వ కరపత్రం ను ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ . సుదాకార్ ,కార్యదర్శి కర్నాటి మల్లేష్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుదాకార్ మాట్లాడుతూ శ్రామిక మహిళల పోరాటానికి చిహ్నం. అంతర్జాతీయ మహిళా దినోత్సవ మన్నారు. వందల ఏళ్ల కిందటే పని గంటలను తగ్గించాలని తాము అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను తామే మార్చుకోవడం కోసం మహిళలు వీధుల్లోకి వచ్చి కదం తొక్కిన రోజుకు గుర్తుగా మహిళా దినత్సోవం రూపొందించిందన్నారు. ఆ పోరాటాల స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసుకుంటూ దేదీప్యమానమైన భవిష్యత్తు కోసం మహిళా సమాజం అడుగులు వేయడం కోసం సూర్తినికి పొందే రోజుగా దీన్ని నిర్వహించుకోవాల్సి ఉంటుంది. అయితే నేడు దురదృష్టవశాత్తు మహిళా దినోత్సవం అందించిన స్ఫూర్తి క్రమంగా కనుమరుగవుతున్నది. ఏ లక్ష్యం కోసం పోరు జరిగిందో, దేని కోసం పోరాటం జరగాలో అనే అంశాల కనీస ప్రస్తావన లేకుండా మహిళా దినోత్సవాల నిర్వహణ ఒక తంతుగా మారుతున్న పరిస్థితులు మార్చేసి మహిళలకు అందవలసిన స్ఫూర్తిని, వారికి చూపించాల్సిన నవయుగాన్ని కనుమరుగు చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సోషలిస్టు సమాజం వ్యవస్థాపకుడు కామ్రేడ్ లెనిన్ మహశయుడు మహిళల సాధికారత గురించి చేసిన వ్యాఖ్యలను ఒక సారి గుర్తు చేసుకోవలసి ఉన్నది. మహిళా సమాజంలో నూతన వెలుగులు నిండాంటే స్త్రీలను వంటిల్లు అనే జీవరహిత వాతావరణం నుంచి బయటకు తెచ్చి సామాజిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, రాజకీయాల్లోకి తీసుకుని రావడం చాలా ముఖ్యమన్న ఆలోచనలు విప్లవాత్మకమైనవి. "వంట గదికి పరిమితంగా చూడబడుతున్న మహిళలను అక్కడి నుంచి విముక్తం చేయకపోతే వారికి నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, సమానత్వాలు సాధ్యం కావనేది లెనిన్ ప్రతిపాదన. ప్రతి వంటకత్తె ఒక రాజకీయ వేత్త కావాలి అనే లోత్కైన అంశాలతో లెనిన్ అనేక ప్రసంగాలు, వ్యాసాలు కూడా రాశారు. ఇక్కడ మహిళలు రాజకీయ వేత్త కావాలి అంటే కేవలం పదవులు పొందడం కాదు, పదవుల కోసం ఉద్యమాలు నిర్వహించడమూ కాదు. 'సరైన రాజకీయ, ఆర్థిక, తాత్విక తుర్పుధాలును అలువల్చు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఖానాపూర్ మండల అధ్యక్షులు పసుపుల మీన అమ్ముల కవిత ,ఎర్రన్న శిరీష ,పసుపుల మీనా,అరుణ ,అందుర్తి నర్సు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు నిజం కావు

- మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే...
- ఆయన వ్యాఖ్యలు ఖండిస్తున్న.. సి డబ్లు. సి సభ్యులు వంశీ చంద్ రెడ్డి



హైదరాబాద్ మార్చి 5 (నగరనిజం న్యూస్ )తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు నిజం కావని మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమేనని ఆయన వ్యాఖ్యలను సి డబ్లు. సి సభ్యులు వంశీ చంద్ రెడ్డి ఖండించారు. బుదవారం గాంధీ భావన లో మీ డియా తో మాట్లాడుతూ నేను మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్టానం నిర్ణయం.. నా గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. కవిత జైల్లో ఉండడంతో ఆమెను బయటకు తెచ్చేందుకు బిఆర్ఎస్, బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. బిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలలో భాగంగానే మహబూబ్ నగర్ లో బీజేపీ గెలిచిందన్నారు. గతంలో కేసీఆర్ లాంటి వాళ్ళు ఎంపీ గా పని చేసిన మహబూబ్ నగర్ లో సిట్టింగ్ బిఆర్ఎస్ సీట్లో బిఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీ కి మద్దతు ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరు నా గెలుపు కోసం సమిష్ట కృషి చేశారన్నారు వంశీచంద్ రెడ్డి.

# శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రపు సుదర్శన్



హైదరాబాద్ మార్చి 5 (నగరనిజం న్యూ స్) శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఆంధ్రపు సుదర్శన్ తిరిగి నియమితులైనారు. శివసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుదవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షులు కేశవ్ గుప్త,అవినాష్ జైస్వాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఆంధ్రపు సుదర్శన్ లను ఎన్నుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా గణేష్ గౌటే ను నియమించారు . శివసేన హైదరాబాద్ అధ్యక్షుని గా నియమించిన జాతీయ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే జాతీయ యువసేన అధ్యక్షుడు ఆదిత్య థాకరే అధ్యక్షుడు వెంకటేష్ మరియ ఆంధ్రపు సుదర్శన్ శ్రీనివాస కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో శివసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట నాయకులు కార్యకర్తలు శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదములు పుస ఈ సమావేశం లో శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఇందులో ఠాకూర్ వికాస్ సింగ్ కరణ్ ,సూర్యవంశి. పాండు మహేష్ శ్రీనివాస్ చెందర్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో ఠాకూర్ వికాస్ సింగ్ కరణ్ ,సూర్యవంశి. పాండు మహేష్ శ్రీనివాస్ చెందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం అభివృద్ధి చెందాలంటే సనాతన ధర్మం కాపాడబడటం బ్రాహ్మణులకే సాధ్యం

- ధర్మాన్ని కాపాడడంలో బ్రాహ్మణ మహిళలు కీలకంగా వ్యవహరించాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్
- సనాతన ధర్మానికి హాని కలిగితే దేశానికి హాని కలిగినట్లే - బ్రాహ్మణ సంక్షేమ వేదిక.









హైదరాబాద్ మార్చి 5 (నగరనిజం న్యూస్ ) భారతదేశ అభివృద్ధి చెందాలంటే సనాతన ధర్మం కాపాడబడాలని, అది బ్రాహ్మణుల వల్లే సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ లోని నల్లచెరువు ఎదురుగా ఉన్న త్రిశక్తి దేవాలయంలో జరిగిన "విప్ర వాగ్దేవి మహిళ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా "కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భారతదేశం అంటేనే హిందూ దేశం అని, హిందుత్వాన్ని నాశనం చేయడానికి దేశంలో చొరబడిన అనేక విదేశీయ శక్తులు ఆహోరాత్రులు పనిచేస్తున్నాయని, వారి పన్నాగాలను పటాపంచలు చేసి ధర్మాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం బ్రాహ్మణులు జాగ్రత్తమై హిందువులను ఐకమత్యం చేసినప్పుడే అది సాధ్యమని ఆమె అన్నారు. హిందువుల ఐక్యతకు నిదర్శనం అన్నారు. అలాగే మున్ముందు హిందువులంతా ఒక్కతాటిపైకి వచ్చి మద్యపానం గెలిపిస్తే సనాతన ధర్మం కాపాడబడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ ఒకటే హిందువుల రక్షణకు, సనాతన ధర్మ రక్షణకు పాటుపడుతుందన్నారు. మన ధర్మాన్ని కాపాడే పార్టీకే మనం మద్దతు తెలపాలని సూచించారు. సనాతన ధర్మం బతికున్నన్నాళ్లే హిందువులు సుఖంగా ఉంటారని, సనాతన ధర్మానికి హాని కలిగితే హిందువుల మనుగడ కష్ట సాధ్యమని బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఉభయ రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి ఉజ్వల అన్నారు. సనాతన ధర్మం కాపాడబడాలంటే ముందుగా బ్రాహ్మణ జాతి ఉద్ధరింపబడాలని అన్నారు. బ్రాహ్మణులు ముందు సాంప్రదాయాన్ని పాటిస్తూ ఇతరులకు మార్గదర్శనం చేయడం జరుగుతుందన్నారు. సంస్కృతి సంక్షేమం సంక్షేమం కలబోసిన బ్రాహ్మణ సంక్షేమ వేదిక గతంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని బుల్లితెర నటి ఢిల్లీ రాజేశ్వరి అన్నారు. ప్రతి మగవాడి అభివృద్ధి వెనుక ఒక మహిళ ఉందనే విషయాన్ని పూర్ణ కాలం నుంచి చెప్పు వస్తున్నారని తెలిపారు. కొందరు మాత్రం అన్ని చేయగలరు, అందరూ కొన్ని చేయగలరు అని కాకుండా అందరూ అన్నీ చేయగలరని మహిళను నిరూపించాలన్నారు. బ్రాహ్మణ మహిళలు పదిమందికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పబ్లిషర్ భావరాజు పద్మిని మాట్లాడుతూ మహిళా శక్తి స్వరూపిణి అని, మహిళలలో అపరిమితమైన శక్తి ఉంటుందని దీనిని సమాజాభివృద్ధికి ఉపయోగించాలని కోరారు. తెలంగాణ బ్రాహ్మణ మహిళా శక్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు తాటికొండ అనురాధ మాట్లాడుతూ మనలో ఉన్న మనస్తత్వం మారాలని, అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని కోరారు. వ్యాపార రంగంలో మహిళలు ముందుకు వస్తే వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఫౌండర్ భువనేశ్వరి అధ్యక్షుని అధ్యక్ష ఉపన్యాసం ఇస్తూ బ్రాహ్మణులు వివాహ వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిపై ఇంటర్వ్యూలు కోరగా 200 పై చిలుకు ఎంట్రీలు వచ్చాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక గాయని కళ్యాణి, బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధ్యక్షురాలు పావని శర్మ, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి కులకర్ణి, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి రవీందర్, సంయుక్త కార్యదర్శి ఉజ్వల, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కొన్ని పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి గా రమాదేవికి గ్రామ బంగారం, ద్వితీయ బహుమతిగా ప్రసన్నకు వెండి కుంకుమ భరణి, తృతీయ బహుమతిగా హైదరాబాద్ నగరానికి చెందిన భ్రమరాంబ కు పట్టుచీర బహుకరించారు. శ్రీ నారాయణ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో నేరెళ్ల మల్లి కార్జునరావు వేసిన లక్కీ డ్రాలో ఈ మూడు బహుమతులు అందజేశారు. సంక్షేమ వేదిక రాష్ట్రాల ఉపాధ్యక్షులు వెంకట కిషన్ రావు, కార్యదర్శి బాల శ్రీనివాసులు ఈ కార్యక్రమ నిర్వహణకు సమన్వయం చేసి తోడ్పడ్డారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్లికార్జున రావు, ఫణింద్ర, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9 న జరుగు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని జయప్రదం చెయ్యండి



- ప్రగతిశీల మహిళా సంఘం ( విముక్తి) జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క పిలుపు

సంగారెడ్డి మార్చి 5 (నగరనిజం న్యూ స్)ఆపరేషన్ కాగర్ కు వ్యేతి రేకంగా 115 వ అంతర్ జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని జయప్రదం చెయ్యాలని ప్రగతిశీల మహిళా సంగం ( విముక్తి) జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క పిలుపు నిచ్చారు . ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా ఈ నెల మొత్తం రెండు తెలుగు రాష్టలో గ్రామ గ్రామాన జరుపాలని కోరారు ఈరోజు సంగారెడ్డి పట్టణంలో జరిగిన మహిళల విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడారు దేశంలో దళిత్,ఆదివాసీ,మైనార్టీ వర్గ ప్రజలు భయానక పరిస్థితుల్లో కొట్టుమిట్టు ఆడుతున్నారని వీరిని విరి సముసుకృతిని బలవంతంగా హిందూ కష్యే కరుణ చెయ్యాలని విరిపై మానసిక,శారీరక,ఆర్థిక,బలవంతం కొనసాగుతున్నది అన్నారు ,ఇప్పటికే దండకారణ్యం పూర్తిగా పోలీసు సైన్యం చేతులోకి వెళ్ళిపోయింది అక్కడి ఆదివాసీలు. పోలీసు కాంస్ట్రాన్టెషన్ కేమ్ప్ లో కందిషికులుగా అన్ని రకాల బాధలు అనుభవిస్తూ ,ఉన్నారు అనిఈ రాజ్యహింసకు ,కార్పొరేట్, పసిజానికి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేసే దిశగా మహిళా లోకం అంతా కదన రంగంలో ముందుండాలని మనతో కలసి వచ్చి సముస్తలను కలుపుకు పోవాలన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం

- రాజీ మార్గమే... రాజ మార్గం
- వివాదాలు వద్దు పరిష్కారమే ముద్దు
- చెంగోములు ఎస్సై మధుసూదన్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి5 నగర నిజం : కేసుల రాజీకి లోక్ అదాలత్ మంచి సువర్ణ పరిష్కార వేదిక అని వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెంగోములు ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 8న వికారాబాద్ జిల్లా పరిగి కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పలు రకాల కేసులను పరిష్కరించుకునేందుకు ప్రవేశపెట్టి ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణలో కేసులు నమోదు చేసుకున్నవి ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజి చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం అన్నారు. ఎవరు ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ లో రాజి చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# శంషాబాద్ ఎయిర్పోర్టులో ఇద్దరు ప్రయాణికులు దుర్మరణం

- మృతుల్లో ముంబాయి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మహేష్ రామారావు సోలంకి, బంగ్లాదేశ్ మహిళ బేగం రోషోనారా
- ప్రయాణికులకు అనారోగ్య సమస్య తలెత్తడంతో విమానాలు శంషాబాద్ ఎయిర్పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్
- కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎయిర్పోర్ట్ పోలీస్






రాజేంద్రనగర్, మార్చి 5(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయంలో బుధవారం నాడు జరిగిన రెండు వేరువేరు ఘటనల్లో ఇద్దరు ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. మృతుల్లో ఒకరు బంగ్లాదేశ్ కు చెందిన మహిళ కాగా మరొకరు ముంబాయి కి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా గుర్తించినట్లు శంషాబాద్ విమానాశ్రయం అవుట్ పోస్ట్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ వెల్లడించారు. ఔట్ పోస్ట్ సీఐ బాలరాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి 1:40 గంటలకు దోహా నుండి బంగ్లాదేశ్ లోని ఢాకా కు వెళ్తున్న ఖతార్ ఎయిర్ లైన్స్ విమానం (ఓఆర్ 642) లో ప్రయాణిస్తున్న ఎం.బేగం రోషనారా (44) కు గుండె నొప్పి రావడంతో అపస్మానికస్థితికి చేరింది. దీంతో విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ మేరకు సదరు ప్రయాణికురాలు బేగం రోషోనారా ను వివాహస్యం లోని అపోలో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు ఔట్ పోస్ట్ సీఐ బాలరాజు ప్రకటించారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

- మరో కేసులో ముంబాయి హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

ఇదిలా ఉండగా ఓ పోలీస్ కేసు దర్యాప్తు నిమిత్తం తోటి పోలీసు సిబ్బందితో కలిసి ముంబాయి నుండి కాన్పూర్ వెళ్తున్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శంషాబాద్ విమానాశ్రయంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నట్లు శంషాబాద్ విమానాశ్రయం ఔట్ పోస్ట్ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపారు. శ్రీ బాలరాజు కథనం ప్రకారం.... ముంబైలోని కాలాచౌకి జోన్ 4 పోలీస్ స్టేషన్ కు చెందిన కొందరు పోలీసు సిబ్బంది ఓ కేసు దర్యాప్తు నిమిత్తం ముంబాయి నుండి విమానంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ కు బయలుదేరారు. అయితే పోలీసు సిబ్బంది లోని హెడ్ కానిస్టేబుల్ మహేష్ రామారావు సోలంకి కి ఉన్నటువంటి ఛాతిలో నొప్పి రావడంతో విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి మళ్ళించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో ఫిట్స్ వచ్చి మహేష్ రామారావు సోలంకి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.

# మాటకు కట్టుబడే వ్యక్తి వీర్లపల్లి

- తాను అన్నాడు అంటే చేసి తీరుతాడు. షాద్ నగర్ ఎమ్మెల్యే
- వ్యక్తిగా ఉన్నప్పుడు పరిశీలించాడు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత పూర్తి చేస్తున్నాడు.
- అతనే మన వీర్లపల్లి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే శంకరన్న
- మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పసుల బుచ్చయ్య
- బండోని గూడ నుండి మద్దూరు శివారు వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 5 నగర నిజం మాట తప్పని మడిమతిప్పని నాయకుడు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని ప్రజల భావాలను అర్థం చేసుకొని వారి మనోభావాలకనుగుణంగా అభివృద్ధి పనులు చేసేవాడే నిజమైన లీడర్ అని "దట్ ఈజ్ ఎమ్మెల్యే శంకర్" అంటూ కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ అన్నారు. నందిగామ మండలంలోని బండోలిగూడ నుండి మద్దూరు వరకు సిసి రోడ్డు పనులను అత్యంత వేగవంతంగా నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయా గ్రామాల ప్రజల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కసి పట్టుదల ఎంతో శ్రమతో కూడుకున్న వ్యవహారాలను తేలిగ్గా చేసిపెడుతూ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పక్కనే మద్దూరు వద్ద మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఫామ్ హౌస్ కోసం గతంలో ఈ నియోజకవర్గ నుండి ఎంతో మట్టిని అక్రమంగా తరలించుకు వెళ్లి భోగభాగ్యాలను అనుభవిస్తున్న సదరు మాజీ మంత్రి ఏనాడు ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదని, తన ఫామ్ హౌస్ పై ఉన్న శ్రద్ధ గ్రామస్తులపై ప్రజల సౌకర్యాలపై లేకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల బాధలను అర్థం చేసుకోలేని వారు ఎన్నటికీ నిజమైన లీడర్లు కాలేరని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవతో కసి పట్టుదలతో ఈ రోడ్డును పట్టువదలని విక్రమార్కుడిలా నిర్మించి ప్రగతికి బాటలు వేశారని ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నూతన సిసి రోడ్డును మాజీ బీపీ శివశంకర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ జుట్టు శ్రీశైలం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల గూడెం రాజు బండ శ్రీశైలం బకోల యాదయ్య, పెప్పే శ్రీశైలం, గుండాల వేణుగోపాల్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, చందు పసుల పాండు

# ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

- సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు




నారాయణపేట,మార్చి 5( నగర నిజం) పేట జిల్లాలోని మద్దూర్ మండల కేంద్రంలోని మద్దూరు మండల అధ్యక్షుడు వెంకటన్న గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎడ్ల కురుమయ్య పాల్గొని ,మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో వివిధ శాఖల వారిగా సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసిన ఎలాంటి స్పందన లేదు. అలాగే సెక్షన్ 19(1) ప్రకారం దరఖాస్తు చేసిన కూడా అడిగిన దరఖాస్తుకు స్పందన కరువైంది. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్,మండల ప్రధాన కార్యదర్శి మురళి, కార్యదర్శి రాము, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీ సతీష్న్ నాయర్ గురుస్వామి ప్రథమ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన అయ్యప్ప భక్తులు





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 5 నగర నిజం శంషాబాద్ మండల పరిధి లోని పాల్మ్ మాకుల్ నివాసంలోని శ్రీ శ్రీ శ్రీ గిరిసన్ నాయర్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సతీష్ న్ నాయర్ గురుస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో రిపోర్టర్ హరిజీవన్, లక్ష్మయ్య యాదవ్, బంటారం సుదర్శన్ గౌడ్, కుమారస్వామి గౌడ్, రామన్న, నవపేట్ శేఖర్ గౌడ్, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణ గౌడ్, కృష్ణయ్య గౌడ్, బి మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, బంటారం జంగయ్య గౌడ్, కుమార్ గౌడ్, శ్రీనివాస్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహా ప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 5 నగర నిజం ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన పసుల పెంటయ్య నూతన గృహా ప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని వారికి, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ గారు... వారి వెంట మాజీ సర్పంచ్ రవి గౌడ్, నాయకులు నగరం శ్రీను, పెంటనోళ్ళ యాదగిరి, యాదయ్య, రవీందర్ గౌడ్, గోవిందు, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటుకై ఎం.పి ఈటెలకు విన్నవించిన ఏర్పుల మహేష్



మేడిపల్లి,మార్చ్05(నగరనిజం):మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ను బుధవారంబి జె పి బోడుప్పల్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఎర్పుల మహేష్ఆధ్వర్యంలో, మారుతీ నగర్ కాలనీ వాసులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది. ఈ సందర్భంగామారుతీనగర్ కాలనీ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలనివిన్నవించడంతో,సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్. ఈకార్యక్రమంలోమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,బోడుప్పల్ బీజేపీమాజీ అధ్యక్షులుగొనె శ్రీనివాస్,19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కూర పాటి విజయ్ కుమార్, బోడుప్పల్ వెస్ట్ జోన్అధ్యక్షులు తలారిరవియాదవ్, మారుతీ నగర్ అధ్యక్షులుఅంజయ్య గౌడ్,కాలని కార్యవర్గం పాల్గొనడం జరిగింది.

# ఇంటర్మీడియట్ పరీక్షలు మంచిగా రాయాలి

- బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగలి శ్రీనివాసులు



నారాయణపేట,మార్చి 5,( నగర నిజం ):ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ బాగా చదివి సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు జాగ్రత్తగా వెళ్ళి ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# కట్టు కాసారం మట్టి దందాపై చర్యలు తీసుకోవాలి. లేకుంటే ఆందోళన తప్పదు

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్



ఖమ్మం : మార్చి 5, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని కట్టు కాసారం మట్టి మాఫియా పై అధికారులు విచారణ చేసి బాధ్యులపై ప్రభుత్వని బంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రధానంగా సంవత్సర కాలంగా వి చ్చలవిడిగా అక్రమ మట్టి రవాణా జరుగుతూ లక్షలు కొల్లగొడుతున్న మాఫియా పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఖమ్మం జిల్లాలో ఎటువంటి అనుమతులు లేకుండా పలుచోట్ల మట్టి రవాణా జోరుగా సాగుతుందని తక్షణమే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఆంధ్ర తెలంగాణ అనే భేదం లేకుండా ఎక్కడికంటే అక్కడికి మట్టిని రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న గాని పట్టించుకోకపోవడం వెనుక ఉన్న అండదండలు విచారణలో బహిర్గతం చేయాలని అయన డిమాండ్ చేశారు. కాగా మట్టి మాఫియా ఆగడాలపై ఆధారాలతో విశ్లేషణాత్మకంగా వార్త కథనాలు అందించిన ప్రజావాణి యాజమాన్యానికి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా అమ్ములపొదలోకి నూతన జాగిలం "లక్కీ".

- నూతన జాగిలం లక్కీ పేలుడు పదార్థాలను కనుగొనడంలో దిట్ట.
- జాగిలాల బృందం తో జిల్లా అంతర్గత భద్రత మరింత పటిష్టం
- నూతన జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్ కి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందజేసి అభినందించిన
- నారాయణపేట,జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,మార్చి 5,( నగర నిజం ):9 నెలల పాటు హైదరాబాద్ మొయినాబాద్ నందు కఠోర శిక్షణను పొంది నారాయణపేట జిల్లాకు వచ్చిన నూతన జాగిలం లక్కీ నీ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్లి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగు రాష్ట్రాలు తెలంగాణ, త్రిపుర, బీహార్, గోవా రాష్ట్రాలకు సంబంధించిన 32 డాగ్స్ పేలుడు పదార్థాలు గుర్తించడంలో పోటీ పడగా అందులో నారాయణపేట జిల్లా డాగ్ లక్కీ కి డాగ్ హండ్లర్ పిసి భగవంతు కు గోల్డ్ మెడల్ రావడం జరిగింది అని నరసింహ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతన జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్ బాగవంతులను ఎస్పీ గారు అభినందించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా అంతర్గత భద్రతలో కీలక పాత్ర పోషించనున్న జాగిలాల బృందానికి మరో జాగిలం లక్కీ రావడం అదనపు బలంగా మరియు సంతోషకరం అని తెలిపారు. ఈ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ జాతికి సంబంధించిన జాగిలం, ఈ జాగిలం ముఖ్యంగా పేలుడు పదార్థాలైనా టిఎన్టి, ఆర్డిఎక్స్, పీఈకె, సేఫ్టీ ఫ్యూస్, కార్డెక్స్, అమోనియం నైట్రేట్, జిలటన్ స్టిక్స్, అత్యాధునిక ఆయుధాలైన ఐఈడీలు, బాంబులను కనుగొనడంలో వీటి పనితీరు దిట్ట అని తెలిపారు. డాగ్ కు ఉండడానికి సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రతి రోజూ ఎక్ససైజ్, వాటికి కావలసిన డైట్ అందించాలని, జిల్లా పరిధిలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ, డాగ్ స్క్వాడ్ బృందం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పోలీసు జాగిలం లక్కీ, హాండ్లర్ పిసి బగవంత్ పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మంత్రి జూపల్లిని కలిసిన సాయిబాబా



హైద్రాబాద్.మార్చ్ 5. తెలంగాణ సచివాలయ నందు ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ మంత్రివర్యులు జూపల్లి శ్రీనివాసరావును సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సభ్యులు కాలాపురెడ్డి సాయిబాబా మర్యాదపూర్వకంగా కలిసి చర్చలు జరిపారు. తెలంగాణలో మద్యాన్ని నిర్మూలించేలాగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశాని ఆదర్శం కావలసిన యువత మద్యం మత్తులో మునిగి తేలి అఘాత్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు..

# శ్రీ బాలాజీ చేనేత హస్తకళా మేళా, అమ్మకాలు

- ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మార్చి 10వ తేదీ వరకు
- నిర్వాహకులు వెంకటేష్, రామకృష్ణ...



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 5::::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలోశ్రీ బాలాజీ చేనేత హస్తకళా మేళా, అమ్మకాల వారిచే మార్చి 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు వెంకట్, రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చేనేత హస్తకళ ప్రదర్శనలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, సిద్దిపేట, వరంగల్ , వెంకటగిరి, మంగళగిరి, చీరాల ఉప్పాడ, కంచి, ధర్మవరం, ఖాది షర్టింగ్, చేనేత కాటన్, పట్టు వస్త్రాలు, డ్రెస్ మెటిరియల్స్, సారీస్, బెడ్ షీట్స్, టవల్స్ వంటి ఎన్నో రకాల చేనేత వస్త్రా లు లభిస్తాయని అన్నారు. అదే విదంగా కొండపల్లి బొమ్మలు, ఏటి కొప్పాక బొమ్మలు, నిర్మల్ టాయిస్, హైదరాబాద్ మంచి ముత్యాలు, వరంగల్ లేదర్ బ్యాగులు, బంజారా ఎంబ్రాయిడరి, జ్యూట్ బ్యాగులు తదితర రకాల హస్త కళలు, చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు వివరించారు. ఈ అవకాశాన్ని తాండూర్ పట్టణ, గ్రామీణ పరిసర ప్రాంతాల ప్రజలు, అలాగే పొరుగున ఉన్న కర్ణాటక ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో 5.4 కోట్ల విలువ చేసే గంజాయి పట్టివేత

- బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన లేడీ కిలాడి నుండి 5438 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు
- లగేజీ బ్యాగులు గంజాయి దాచుకుని వచ్చిన లేడీ కిలాడి






రాజేంద్రనగర్, మార్చి 5(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విభానాశ్రయంలో భారీగా గంజాయి పట్టుబడింది. బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన ఓ లేడీ కిలాడి 5 కోట్లకు పైగా విలువచేసే గంజాయిని తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయింది. బుధవారం నాడు జరిగిన ఈ ఘటన శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కలకలం రేపింది. కస్టమ్స్ అధికారులు కథనం ప్రకారం... బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలు తన లగేజీ బ్యాగులో 5438 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయి ని దాచుకొని వచ్చింది. అయితే గంజాయి అక్రమ రవాణా పై పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన కస్టమ్స్ అధికారులు... లేడీ కిలాడి లగేజీ బ్యాగును స్కానింగ్ చేయడంతో గంజాయి స్మగ్లింగ్ గుట్టు రట్టయింది. ఈ మేరకు 5.4 కోట్ల విలువచేసే 5438 గ్రాముల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు ప్రకటించారు. నిందితురాలి పై ఎన్ డి పి ఎస్ 1985 ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు.

# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య

- ఔటర్ ఫెన్సింగ్ రాడ్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడు



రాజేంద్రనగర్, మార్చి 5(నగరనిజం ప్రతినిధి):గుర్తు తెలియని ఓ యువకుడు ఔటర్ రింగ్ రోడ్డు కింద ఉరివేసుకొని ఆత్మహత్య పాల్గొంటాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. శంషాబాద్ పోలీసుల కథనం ప్రకారం... శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్ కింద ఫెన్సింగ్ రాడ్ కు ఉరి వేసుకుని గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ రూరల్ పోలీసులు... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు బీహార్ లేదా, యూపీ ప్రాంతానికి చెందిన వలస కూలీగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెదక్ రఘునందన్ రావుని కలిసిన తూప్రాన్,మనోహరాబాద్ మండల లారీ అసోసియేషన్ సభ్యులు మరియు బిజెపి నాయకులు



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్:ఈరోజు బిజెపి తూప్రాన్ పట్టణ అధ్యక్షుడు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ మరియు లారీ అసోసియేషన్ సభ్యులు తూప్రాన్ మనోహరాబాద్ పరిధిలో గల ప్లాజా వాహనాల సమస్యల పై ఎంపీ రఘునందన్ రావు గారి దగ్గరికి తీసుకు వెళ్లడం జరిగింది ఎంపీ గారు వెంటనే స్పందించి టోల్ ప్లాజా అధికారులతో మాట్లాడుతూ ఇంతకు ముందుకు ఉన్న టోల్ కాంట్రాక్టర్ లోకల్ పాస్ ల నుంచి ఎలాగైతే నడిపించారూ అలాగని కొత్త కాంట్రాక్ట్ కూడా పాసులు ఇవ్వాలని టోల్ అధికారులతో మాట్లాడటం జరిగింది లారీ అసోసియేషన్ సభ్యులు మరియు లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాసరావు గారు మనోరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అసెంబ్లీ కన్వీర్ సాయిబాబా గారు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి సీనియర్ నాయకులు నరేష్ గౌడ్ ఎంపీ రఘునందన్ రావు గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుంది : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం 05 ::మంగళవారం,2025జిల్లాలో మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 06 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు.తెలుగు, చదవడం, ఇంగ్లీషులో చదవటం మరియు మాట్లాడడం, గణితంలో ఆడిషన్స్, సప్రాక్స న్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్ లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొఒప్పులను సరి చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని ఈ స్పందనను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు.ఫౌండేషన్ లెర్నింగ్ వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని . ఈ సందర్భంగ మాట్లాడుతూ అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. అంగన్వాడీ చిన్నారుల స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. అంగన్వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని చెప్పారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు.చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఎత్తు, బరువు వివరాలకు సంబంధించిన చిన్నారుల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాడిపశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు, వ్యాక్సినేషన్ లు చేయాలని పశువైద్య అధికారులకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన.



మెదక్ బ్యూరో/ నగర నిజం 05 మంగళవారం,2025మండలంలోని మాసాయిపేట లో ఉన్న పశు వైద్యశాలను, బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. పశువులకు వ్యాధులు రాకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. . పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పరి శీలించారు. పశువైద్య శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 4 వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో నీట్ పరీక్షను నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాల కోసం బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్) మరియు ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలన.




మెదక్ బ్యూరో/సిద్దిపేట 05 మార్చి 2025. మే 4 వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలోనీట్ పరీక్షను నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాల కోసం బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్) మరియు ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలించారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాలలో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్ లను పరిశీలించారు. నిన్న మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పలు కాలేజీలను పరిశీలించారు. వీటిలోంచి అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది.జిల్లా కలెక్టర్ వెంట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, ఈడియం ఆనంద్ తదితరులు ఉన్నారు.

# మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి.

- వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.
- పంచాయతీలలో 100% పనులు వసూలు చేయాలి.
- ప్రతినెల జిల్లా స్థాయి అధికారులు ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో తనిఖీ చేయాలి.
- ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి.

జిల్లా అధికారులు,మండల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.



మెదక్ బ్యూరో/నగర నిజం సంగారెడ్డి జిల్లా జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా మార్కింగ్ చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 136821 మంది అర్హులుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరు ఇచ్చిన ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎల్ఆర్ఎస్ డబ్బుల బ్యాలెన్స్ త్వరగా వసూలు చేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు 100% వసూలు చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాలలో ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా గ్రామీణ మంచినీటి సరఫరా, మిషన్ భగీరథ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు కనీసం 60 మందికి కొత్తపనులు ఉపాధి కల్పించేలా ఉపాధి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ సెక్రెటరీ అవసరమైన పనులు గుర్తించాలని ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ సిసి రోడ్లు అనుమతులు ఉన్న ఇతర రోడ్లు వేగవంతంగా పూర్తి చేయాలని ,పాఠశాలలకు ,ఎంపీడీవో కార్యాలయాలకు, ఆసుపత్రులకు ,మండలాల్లోని కమ్యూనిటీ అవసరాలకు గుర్తించిన మంజూరైన రోడ్లను వేగవర్ధంగా పూర్తి చేయాలని అన్నారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో మిషన్ భగీరథ గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా పైప్లైన్లు డ్యామేజ్ అయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని హ్యాబిటేషన్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని. అన్ని గ్రామపంచాయతీలో మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల నీటి తొట్టెలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవోలు , ప్రత్యేక అధికారులు గురుకులాలలో సంక్షేమ వసతి గ్రహాలలో ప్రతినెల తప్పనిసరి తనిఖీలు చేయాలని ,మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలు, గురుకులాలలో కూరగాయల స్టోరేజ్ పై పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీలు ఈ విషయంలో గురుకులాలు వసతి గృహాల సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా ,పి డి హౌజింగ్ చలపతి రావు , జిల్లాలోని ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత పకడ్బందీగా జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి: అదనపు కలెక్టర్ పి అమరేందర్



నాగర్ కర్నూల్ మార్చి 5 నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రము) పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా, జిల్లాలో అత్యంత జాగ్రత్తగా పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటు అధికారుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ హాజరయ్యారు.

### ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..

మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశిత పరిశీలన చేసి పంపించాలని తెలిపారు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరుగదని తెలిపారు. బయటి వ్యక్తులను ఎవరిని కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటు చేసిన సిసి టివి ముందు ప్రశ్న పత్రాలను నిర్ణీత సమయంలోనే ఓపెన్ చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం ఏ రోజుకారోజు జవాబు పత్రాలను పోస్టాఫీసుకు పంపించాలని, పరీక్షల విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు గాలి, వెలుతురు పుష్కలంగా వెలువడేలా చూసుకోవాలి, అన్ని ఏర్పాట్లు పక్కగా ఉండాలని ఆదేశించారు.గత పదో తరగతి పరీక్షల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో 21వ ఉత్తీర్ణత స్థానం లో ఉందని,ఈ సారి పరీక్షలో జిల్లా ను రాష్ట్ర స్థాయి ఉత్తీర్ణతలో 10వ స్థానంలోపే వచ్చేలా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి అమరేందర్ కోరారు.

### జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ....

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని నాగర్‌కర్నూల్ డీఈవో రమేష్ కుమార్ ఆదేశించారు.పరీక్షల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు ఎలాంటి అలసత్వం కానీ, ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మొత్తం 10598 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాలు తరలించడం, వాటిని పరీక్ష కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్న పత్రాలను తెర వాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నపత్రాల కోడ్‌ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాలోకి ఏ ఒక్కరు కూడా సెల్ ఫోన్ తీసుకురాకుండా పూర్తిస్థాయి పర్యవేక్షణ బాధ్యతను చీప్ సూపరింటెండెంట్ లే తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు ఇంకా 15రోజుల సమయం మిగిలి ఉందని, అప్పటి వరకు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెన్‌జీపీఎస్ సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కుర్మయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, వెంకటయ్య పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 5 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) బిజినేపల్లి మండల పరిధిలోని వట్టెం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కోట్రల్ గడ్డ ప్రాథమిక పాఠశాలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా డీఈవో రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్యను 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులపై వాకబు చేశారు. పదోతరగతి విద్యార్థులు పరీక్షలో100% ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిఇఓ సూచించారు. వట్టెం ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను ఆయన పరిశీలించారు.నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటించి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కోట్రల్ గడ్డ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపట్టికను డీఈవో పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును గురించి ఆరా తీశారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి
- ఎలిమినేడులో విద్యా, వైద్య సంస్థ ఆధ్వర్యంలో సదస్సు




ఇబ్రహీంపట్నం, మార్చి 5 ( నగరనిజం ) : విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడులో జె.వెంకటరామయ్య విద్యా, వైద్య సంస్థ ఆధ్వర్యంలో జేవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ రాములు నేతృత్వంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంకాల శేకర్ రెడ్డి మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు అని, విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నతంగా చదివి గ్రామానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీవీలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు లోనూ కావొద్దన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఫలితాలలో 10 జీపీఏ సాధించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి అవగాహన సదస్సులు మరిన్ని నిర్వహించాలని కోరారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు జె.వెంకటరామయ్య విద్యా, వైద్య సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. అదే విధంగా మంకాల శేకర్ రెడ్డి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం మంకాల శేకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఏసీపీ కేపీవీ రాజు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ గీతా స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు కి గౌరవ డాక్టరేట



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్ కి జాతీయ స్థాయి అవార్డు దక్కింది.గత 31 సంవత్సరాలుగా విద్యాసంస్థ అందిస్తున్న అమూల్యమైన సేవలకుగాను ఈ అవార్డు లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పిన్నక రామాంజనేయులు తెలియజేశారు. డబ్ల్యూ. సి. ఇ. పి.సి.సంస్థ ఈరోజు ఢిల్లీ తీన్ మూర్తి భవన్ లోని ప్రధాన మంత్రి సంగ్రహాలయలో ఈ అవార్డును అందజేశారు.గత 31 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ మరియు నాణ్యమైన విద్య.. పేద,మధ్యతరగతి పిల్లలకు అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య...ప్రతి సంవత్సరం 120 మంది విద్యార్థులకు తగ్గకుండా ఉచిత విద్యాబోధన...2016లో దేశవ్యాప్తంగా మంజూరైన ఆరు ఏటీఎల్ ల్యాబ్ లలో దక్షిణ భారత దేశంలో మొదటిగా పొందిన విద్యాసంస్థగా గుర్తింపు....మొదలగు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పి.రామాంజనేయులు గారిని సంస్థ గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది.ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి. రాఘవేందర్ గౌడ్,నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణ రావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# భారతీయ జనతా పార్టీ నూతన జెండా దిమ్మె పూజ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు









బడంగ్పేట్ మార్చి 5 (నగరనిజం) మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి , రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ కాకతీయ స్కూలు దగ్గర బిజెపి జెండా దిమ్మె పూజ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో ఈ జెండా దిమ్మె ఉంటుందని ఆయన తెలిపారు. ఈ దిమ్మ కట్టడానికి బయట వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వబోమని స్వయంగా మా బిజెపి పార్టీ కార్యకర్తల శ్రమతో చేవెళ్ల పార్లమెంటు వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధునాతన జెండాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చేవెళ్ల పార్లమెంటులో సమస్యలు ఉన్నాయని వాటిని క్లియర్ చేయాలని తెలిపారు రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ జిల్లాలో ఆదాయము ఎక్కువగా ప్రభుత్వానికి వస్తుంది కానీ అభివృద్ధి జరగడం లేదని ఆయన ఆరోపించారు. డీలిమిటేషన్ ఉంటుందా లేదా అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఎంపీ సమాధానమిస్తూ డీలిమిటేషన్ ఉండవచ్చు, జెమిలి ఎన్నికలు రావచ్చు ఏది ఏమైనా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి అనుకూల వాతావరణం నెలకొందని, రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ మరింతగా బలం పుంజుకుంటుందని సంస్థాగతంగా పార్టీని పటిష్టంగా చేసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకునే దిశగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. అనంతరం బడంగ్ పేట్ లోని శివ సాయి నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి స్థానిక కార్పొరేషన్ కమిషనర్ గారికి ఫోన్ కాల్ చేసి వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓబిసి మూర్చ రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, తర్రె మల్లేష్ యాదవ్, శ్రీశైలం చారి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేణు గౌడ్, జక్కడి మధుసూదన్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాల సందీప్, పాలుబాయ్ లక్ష్మణ్, రేసు నరసింహ రెడ్డి, రావుల మల్లేష్, శివరాం రెడ్డి, కుంటి భాస్కర్, నిమ్మల రవికాంత్ గౌడ్, రాంబాబు, దేశపాక జగన్, ఏ శ్రీనివాస్ గౌడ్, మంగాపతి నాయక్, మోతిలాల్ నాయక్, జక్కడి సురేందర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, సామ సుధాకర్ రెడ్డి మహిళా మోర్చా నాయకురాళ్లు నివేదిత, అర్చన, పద్మ, మీనాక్షి, బాలమని, బీజేవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్, క్యారగారి అరవింద్, భరత్ ముదిరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలి

## రాజీ మార్గమే రాజ మార్గం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రంగారెడ్డి జిల్లా . శ్రీదేవి , కార్యదర్శి



ఎల్బీనగర్ మార్చి 5 (నగర నిజం)జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ మరియు తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మార్చ్ 8న (రెండవ శనివారం) రోజున రంగారెడ్డి జిల్లా లోని అన్ని కోర్ట్ లలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది . ఇదివరకు కోర్ట్ ముందుకు రాని కేసులు కానీ కోర్ట్ లందు పెండింగ్ లో ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్ .లోక్ అదాలత్లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న కేసు లోక్ అదాలత్కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుంది. ఈ లోక్ అదాలత్ ల ద్వారా సమయం మరియు డబ్బు వృధా కాకుండా ఉంటుంది ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులుమోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు మరియు ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకోవచ్చు ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్ గూడ శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీలో బిల్డర్లు చేస్తున్న అక్రమాలు



బడంగ్పేట్ మార్చి 5 (నగరనిజం): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీశ్రీ హెూమ్స్ బిల్డర్స్ అక్రమాల గురించి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లి శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీవాసులు. శ్రీశ్రీ హెూమ్స్ కాలనీవాసులు కేఎల్ఆర్ కు శ్రీశ్రీ హెూమ్స్ లో జరిగిన అక్రమాల గురించి వివరించడం జరిగిందిలే అవుట్ ప్రకారం ఉన్న పబ్లిక్ పార్క్ ,స్విమ్మింగ్ పూల్ ,సంప్ హౌస్ స్కూల్ స్థలం కోసం అంతా కలసి 5400 (స్కైర్ యార్డ్స్ )చదరపు అడుగులు గజాల స్థలం వదలటం జరిగింది .ఇప్పుడు దాదాపు 1200 గజాల స్విమ్మింగ్ పూల్ ,క్లబ్ హౌస్ ,సంప్ హౌస్ స్థలాలను శ్రీ శ్రీ హెూమ్స్ బిల్డర్లు ఆక్రమించటానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీ వాసులు పార్క్ మరియు కాలనీ లో ఉన్న స్విమ్మింగ్ పూల్ ,స్కూల్ సంబంధిత స్థలాలని కాపాడి అభివృద్ధి చేయించే బాధ్యత నాదే అని ఈ విషయం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తో మాట్లాడి కాలనీకి సంబందించిన స్థలాలను తక్షణం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని పార్క్ స్థలాలు అభివృద్ధి అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తారని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీ అన్ని విధాలుగా అభివృద్ధి అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ,వేణుగోపాల్ రెడ్డి తో పాటు శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మి నరసింహ్మారెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి ,సర్వేశ్వర్ రావు,యాదయ్య ,సుఖేందర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,అర్జున్ ,శేఖర్ రెడ్డి ,వెంకటేశం తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## జాఫ్రాని మటన్ అండ్ చికెన్ హాలీం సెంటర్‌లో రుచికరమైన జాఫ్రాని చికెన్ అండ్ మటన్ హాలీం లభ్యం




హయత్ నగర్/ నగర నిజం : హయత్ నగర్ లోని శ్రీ హర్ష విలాస్ వద్ద రంజాన్ సందర్భంగా ప్రొప్రైటర్ మొహమ్మద్ అమిరుద్దీన్ సాబ్ నేత్రుత్వంలో ఏర్పాటు చేసిన జాఫ్రాని మటన్ అండ్ చికెన్ హాలీం సెంటర్ లో రుచికరమైన జాఫ్రాని చికెన్ అండ్ మటన్ హాలీం లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మొహమ్మద్ అమీరుద్దీన్ సాబ్ మాట్లాడుతూ మా వద్ద రుచికరమైన జాఫ్రాని చికెన్ అండ్ మటన్ హోలీం సుచి శుభ్రతతో అనుభవజ్ఞులైన చెఫ్స్ తో స్వచ్ఛమైన నెయ్యితో కాజు, పిస్తా మిశ్రమాలతో అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో ఈ విధంగా జాఫ్రాని హాలీం మరెక్కడ దొరకదని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు మా రుచిని ఆస్వాదించాలని కోరారు. అలాగే ఇది ఎంతో ఆరోగ్యకరమైన వంటకం అని శరీరానికి ఎంతో బలమని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 98480 53918 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హాలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తామని, మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఎంఎస్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మొయినాబాద్ మండల మాల సంఘం అధ్యక్షులు మాల స్వామి



మొయినాబాద్ మార్చ్ 05 (నగర నిజం ) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధి హిమయత్ నగర్ గ్రామానికి చెందిన మాల స్వామి ఆయన నూతనంగా చిలుకూరు రెవెన్యూ పరిధిలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎస్ గార్డెన్ ఫంక్షనల్ ప్రారంభోత్సవం మార్చి 9 న జరుగు కార్యక్రమానికి రావాలని మర్యాదపూర్వకంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మండల అధ్యక్షుడు మాల స్వామి, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల భాస్కర్ తదితరులు అందజేశారు

